షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులసెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 17 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



### సంక్రాంతి పండుగ నుంచి

## కొత్త రేషన్ కార్డులు


- మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన
- రాష్ట్రంలో అమలయ్యే చాలా ప్రభుత్వ స్కీమ్‌లకు రేషన్ కార్డు లింక్ ఉంది
- అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇస్తాం
- త్వరలో ఈ ప్రక్రియ షురూ అవుతుంది

హైదరాబాద్

కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణలో లక్షలాది మంది ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. చాలా ఏళ్లుగా స్టేట్‌లో రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. దీంతో కుటుంబాలు వేరు పడిన వారితో పాటు కొత్తగా మ్యారేజ్ చేసుకున్న వారు రేషన్ కార్డుల కోసం వెయిట్ చేస్తున్నారు. ఎప్పుడెప్పుడు కార్డులు జారీ - మిగతా3లో

# మోదం... ఖేదం

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచింది
- ప్రజల మన్ననలు పొందింది
- అయితే మూసీ శుద్ధీకరణ, హైడ్రా విషయంలో కొంత వ్యతిరేకత వ్యక్తమైంది
- తొలి ఏడాదిలో మిశ్రమ ప్రగతిని చూపుతోంది
- ఎన్నికల హామీలపై పార్టీ పనితీరు అసమానంగా ఉంది



హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచింది. ఈ ఏడాది కాలంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న ప్రభుత్వం.. ప్రజల మన్ననలు పొందింది. అయితే మూసీ శుద్ధీకరణ, హైడ్రా విషయంలో కొంత వ్యతిరేకత వ్యక్తమైంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచింది. తొలి ఏడాదిలో మిశ్రమ ప్రగతిని చూపుతోంది. ఎన్నికల హామీలపై పార్టీ పనితీరు అసమానంగా ఉంది. బీఆర్ఎస్ పదేళ్లలో చేసిన అప్పులను చూపుతూ చాలా హామీలను ఇంకా పెండింగ్‌లో పెట్టింది. కొన్నింటిని సమయానుకూలంగా అమలు చేయాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తొలి వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. డిసెంబర్ 1న ప్రారంభమైన ప్రజాపాలన విజయోత్సవాలు పేరుతో - మిగతా3లో



### నేడే లోక్‌సభకు

## జమిలి ఎన్నికల బిల్లు

- బిల్లును ప్రవేశపెట్టనున్న కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్
- బిల్లును అధ్యయనం చేసేందుకు వీలుగా ఎంపీలకు బిల్లు ప్రతులు అందజేత
- డిసెంబర్ 20తో ముగియనున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలు
- 'ఒకే దేశం ఒకే ఎన్నికల బిల్లు'ను డిసెంబర్ 12న కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందే
- జమిలి ఎన్నికల ఆలోచన చరిత్రాత్మకమని ప్రభుత్వం చెబుతోంది.

## పోచారం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న కమిషనర్





- మహాలక్ష్మి పురంలో, అలాగే నీలిమ హాస్పిటల్ పక్కన అక్రమ నిర్మాణాలు
- సగం సక్రమం సగం అక్రమం అంతా కమిషనర్ మాయ

**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 16:** పోచారం మున్సిపాలిటీలో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. నారపల్లి లోని మహాలక్ష్మి పురంలో అక్రమ నిర్మాణం యదేచ్ఛగా కొనసాగిస్తున్న నిర్మాణ దారుడు. అలాగే నారపల్లి ప్రధాన రహదారిలో నీలిమ హాస్పిటల్ ఎదురుగా భారీ అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ఈ అక్రమ నిర్మాణాలకు స్వయంగా మున్సిపాలిటీ కమిషనరే సహకరిస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణ దారుల వద్ద లక్షల్లో ముడుపులు తీసుకుంటూ వారికి సహకరిస్తూ, మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని, తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చామంటూ చేతులు దులుపుకోవడం కమిషనర్ కు అలవాటైపోయింది అని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. పోచారం మున్సిపాలిటీలో ఎక్కడైనా నాలుగు ఐదు అంతస్తులు నిర్మించాలంటే కమిషనర్ ను ప్రసన్నం చేసుకుంటే సరిపోతుందంటూ స్థానిక ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా ఈ కమిషనర్ ఒక్క ఫిర్యాదు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు అని వాపోతున్నారు . ఇప్పటికైనా కమిషనర్ అక్రమ నిర్మాణ దారులు ఇచ్చే ముడుపులకు ఆశపడకుండా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని మునిసిపాలిటీ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు



### దేశంలో మురుగునీటిపై

## సంచలన నివేదిక

- త్వరలో పెను ముప్పు
- థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదిక
- వ్యర్థ జలాలన్నింటినీ శుద్ధి చేసి తిరిగి వాడితే దేశ పౌరుల నీటి సమస్యను తగ్గించవచ్చు
- దేశంలో ఉత్పత్తి అయ్యే పౌర వ్యర్థ జలాల్లో 28 శాతం మాత్రమే శుద్ధి చేయబడుతున్నాయని రిపోర్ట్
- మిగిలినవి నేరుగా కాలువలు, సరస్సులు, భూమిలోకి ప్రవహిస్తాయి



### శ్రీలంకకు లిక్విడ్

## న్యాచురల్ గ్యాస్

- ప్రధాని నరేంద్రమోదీ ప్రకటన
- రెండు దేశాల మధ్య ఉన్న రక్షణ, ఇంధన, వాణిజ్య సంబంధాలను భవిష్యత్ దృష్టికోణంలో మరింత బలోపేతం చేసుకోవాలి
- త్వరలోనే రక్షణ సహకార ఒప్పందాన్ని కూడా కుదుర్చుకోవాలి
- రక్షణ సహకార ఒప్పందాన్ని త్వరలో ఖరారు చేసుకోవాలి
- ఎలక్ట్రిసిటీ కనెక్టివిటీ, మల్టీ-ప్రొడక్ట్ పెట్రోల్ పైప్‌లైన్‌లను ఏర్పాటుచేసి ఇంధన సంబంధాలను కూడా పెంచుకోవాలని సమావేశంలో చర్చించారు.

## మీరు ఎన్ని రోజులు చెప్తే అన్ని రోజులు నిర్వహించాలా





- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం పడిపోలేదు
- నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- హైడ్రాపై మొదట్లో తప్పుడు ప్రచారం జరిగింది
- కాంగ్రెస్ ఏడాది పాలనా కాలంపై ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకత లేదు

హైదరాబాద్

ప్రతిపక్షాలు ప్రచారం చేసినట్లు హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం పడిపోలేదని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. హైదరాబాద్- బెంగుళూరుకు ఇన్వెస్టర్లు వస్తున్నారని మంత్రి వెల్లడించారు. హైడ్రాపై మొదట్లో తప్పుడు ప్రచారం జరిగిందని, అందువల్లే ప్రజలు ఆందోళనకు గురయ్యారని మంత్రి చెప్పారు. ప్రస్తుతం హైడ్రా భయం ప్రజల్లో లేదని, ప్రతిపక్షాలు చేసిన ఆరోపణల్లో నిజం లేదని ఇప్పుడు తేలిందని పొంగులేటి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అప్పులపై మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు నిజాలు తెలుసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హితబోధ చేశారు. ప్రస్తుతం రాష్ట్ర అప్పులు రూ.7.20 లక్షల కోట్లు ఉన్నాయని మంత్రి వెల్లడించారు. - మిగతా3లో

## చింతల్ మెయిన్ రోడ్ లో
# రెసిడెన్షియల్ అనుమతుల తో... కమర్షియల్ నిర్మాణం

**చింతల్ మెయిన్ రోడ్ లో అక్రమంగా నిర్మించిన ఆసుపత్రి భవనం సీజ్**

**ప్రజల ప్రాణాలతో ప్రైవేట్ ఆస్పత్రి వర్గాల చెలగాటం**

**ఇరుకైన భవనంలో ఆస్పత్రి ఏర్పాటుకు సన్నాహాలు**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 16:** నువ్వు కొట్టినట్టు చెయ్యి నేను ఏడ్చినట్లు చేస్తాను అన్న చందంగా మారింది కొందరు అక్రమ నిర్మాణ దారుల వ్యవహార శైలి నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన ఓ అక్రమ భవనం పై జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు ఒక వైపు కూల్చివేతలు చేపట్టినా మరో వైపు అదే భవనంలో ప్రైవేట్ ఆస్పత్రి ఏర్పాటుకు పనులు ప్రారంభించారు. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ భవనాన్ని నిర్మించిన ఘటనపై కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి అధికారులు కొరడా ఝులిపించారు. ఇప్పటికే రెండుసార్లు అధికారులు కూల్చివేతలు చేపట్టినా నిర్మాణ దారుడు అక్రమ నిర్మాణాన్ని నిలిపి వేయకపోవడంతో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు భవనాన్ని సీజ్ చేశారు. కూకట్ పల్లి జోనల్ కమిషనర్ పరిధిలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ లో చింతల్ మెయిన్ రోడ్ లో వేరు వేరు రెండు ప్లాట్ లకు రెసిడెన్షియల్ అనుమతులు తీసుకున్న ఓ యజమాని కక్కుర్తి పడి రెండు అనుమతుల తో నిబంధనలు ఉల్లంఘించి ఒకే భవనాన్ని నిర్మించాడు. అయితే ఈ భవనంపై గత జులై నెలలో కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు లు రావటం తో కూల్చివేతలు చేపట్టి చర్యలు తీసుకున్నారు. అయినా నిర్మాణ దారుడు అక్రమ నిర్మాణాన్ని ఆపకుండా అదే భవనాన్ని ప్రైవేటు ఆసుపత్రి వారికి లీజుకు ఇచ్చాడు. అస్పత్రి ఏర్పాటు కోసం సన్నహాలు ప్రారంభించిన ఆసుపత్రి యాజమాన్యం అనుమతి లేని ఇరుకైన భవనంలో ఆసుపత్రి






ఏర్పాటు చేసేందుకు మళ్లీ పనులు ప్రారంభించారు. ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతూ వ్యాపారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న అక్రమ ఆసుపత్రి భవనంపై ఇటీవల పలువురు రాజకీయ నాయకులు, సామాజిక వేత్తలు జిహెచ్ఎంసి అధికారులకు, జోనల్ కమిషనర్ కు సామాజిక మాధ్యమాల ద్వారా, ఫిర్యాదులు చేశారు.

**అక్రమ ఆస్పత్రి భవనం సీజ్ చేసిన జిహెచ్ఎంసి అధికారులు**

నిబంధనలు బేఖాతరు చేస్తూ రెండు అనుమతుల తో ఒకే భవనాన్ని నిర్మించి, రెసిడెన్షియల్ అనుమతుల తో కమర్షియల్ భవనం నిర్మాణం అవుతుంది అని ఫిర్యాదులు అందుకున్న అధికారులు పలుమార్లు నోటీసులు ఇచ్చారు. నిర్మాణ దారుడు అయిన పనులను నిలిపి వేకపోవడంతో ప్రజా ప్రయోజనాల దృశ్య ఈ మేరకు స్పందించిన కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి అధికారులు టౌన్ ప్లానింగ్ ఏసిపి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టిపిఎస్ రమేష్ నేతృత్వంలో అక్రమ ఆసుపత్రి భవనంపై అధికారులు చర్యలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన భవనాన్ని జిహెచ్ఎంసి యాక్టు ప్రకారం సీజ్ చేసినట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు రమేష్ వెల్లడించారు. జిహెచ్ఎంసి నిబంధనలు పాటించకుండా సీజ్ చేసిన భవనాన్ని తెరిస్తే క్రిమినల్ కేసులు నమోదవుతాయని నిర్మాణదారులను అధికారులు హెచ్చరించారు. అయినా ఈ భవనంలో ఆసుపత్రి ఏర్పాటుకు ప్రయత్నాలు జరుపుతున్న ఆస్పత్రి వర్గాలకు డిఎంహెచ్ఒ అధికారులు, ఫైర్ సేఫ్టీ అధికారులు అనుమతులు ఇస్తే రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడినట్లేనని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టి వ్యాపారమే ధ్యేయం గా ముందు వెళ్తున్న వారి పై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వివిధ పార్టీల నాయకులు కోరుతున్నారు.



## స్థానిక సంస్థల్లో బీసీలకు
# 42 శాతం వాటా కల్పించాలని దీక్ష





**బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్**

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబరు 16:** హుజురాబాద్ లోని స్థానిక అంబేద్కర్ కూడలి లో బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్,రాష్ట్ర కార్యదర్శి సందెల వెంకన్న,రాష్ట్ర కార్యదర్శి,ఇప్పకాయల సాగర్,జిల్లా కన్వీనర్ చిలక మారి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఇట్టి సమావేశానికి బీసీ నాయకులు చందుపట్ల జనార్ధన్ అధ్యక్షత వహించగ సమావేశంలో టిఆర్ఎస్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు జీవీ కృష్ణారావు, కరీంనగర్ మాజీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ టాకు రవీందర్ సింగ్,టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండా శ్రీనివాస్, హుజూరాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయకుమార్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సొల్లు బాబు, టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కొలిపాక శ్రీనివాసు జెడిఎస్ నాయకులు వడ్లూరి వాసు ఆలేటి రవీందర్, కట్కూరి రాజేందర్, న్యాయవాది ముక్కెర రాజు ,కొత్తూరి రమేష్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, ఇంద్ర, ఇమ్రాన్,ఇమ్రాన్ కుమార్, యాదవ్ కుమార్ గౌడ్ మాజీ సర్పంచ్ నిరోషా కిరణ్,సంగెం సత్యనారాయణ ఇతర నాయకులు మాట్లాడుతూ.. కామారెడ్డి లో డిక్లరేషన్ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న స్థానిక సంస్థలలో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి తమ మాటను నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అదే విధంగా బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చేయూత నివ్వాలి అని కోరారు . ఈ కార్యక్రమంలో దీక్ష భూమి నాయకులు భాస్కర్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వి మధుసూదన్, రాజ్ స్టేట్ ప్రధాన కార్యదర్శి జింఖల లక్ష్మణరావు,కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్,చింత శ్రీనివాస్,బీసీ నాయకులు సబ్బని రాజేందర్, ఉప్పు శ్రీనివాస్,ఆలేటి రవీందర్ వెన్నం రాజేందర్, సాగర్, కూరపాటి రామచందర్, సదానందం,కళాకారులు రామ్, రాజేశ్వర్,నవీన్, పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బేకరీ యూనియన్ డివిజన్ అధ్యక్షులుగా ఎలగందుల రాజు ఎన్నిక





**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబరు 16:** నర్సంపేట డివిజన్ బేకరీ యూనియన్ అసోసియేషన్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా బేకరీ యూనియన్ డివిజన్ అధ్యక్షులుగా ఎలగందుల రాజు (బేకర్స్ డన్ బేకరీ)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గొడిశాల అనిల్ (మహాలక్ష్మి బేకరీ) కోశాధికారిగా ఎండి ఆఫ్తాబ్ (సోనా బేకరీ)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ డివిజన్ లో గల 23 బేకరీ షాపులు యూనియన్ అసోసియేషన్ లో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. వ్యాపార పరంగా యూనియన్ లో ఎలాంటి సమస్యలు వచ్చిన తన వంతుగా శాయ శక్తులా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని బేకరీల యజమానులు షాకీర్ కాంతారాజ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## దారి లేక అవస్థలు పడుతున్న
# డాలర్ మెడోస్ కాలనీవాసులు




**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 16:** బౌరంపేట్ లోని డాలర్ మెడోస్ సుమారు 250 కుటుంబాలు గత 17 సంవత్సరాల నుండి ఇక్కడ నివసిస్తున్నాయి డాలర్ మెడోస్ కాలనీ లోపలికి వెళ్లడానికి ప్రభుత్వ రోడ్డు ఉందని దాని నుండి వెళ్లే వాళ్ళమని చెప్పారు. ఈ రోడ్డు గ్రామపంచాయతీ ప్రకారం 1984 వీరికి తీర్మానం చేసి రోడ్డు ఇచ్చారు. 2016 సంవత్సరంలో హౌసింగ్ బోర్డు వారు విద్యుత్తు శాఖకు 8 ఎకరాలు ఇచ్చేశారు. ఆ ఎనిమిది ఎకరాల మధ్యలో నుండి రోడ్డు ఉండడంతో విద్యుత్తు శాఖ మరియు కాలనీ వాసులు మధ్యలో ఒప్పందం రాసుకున్నారు. దీని బదులు మీకు ప్రత్యామ్నాయ రోడ్డు చూపిస్తామని చెప్పారు. 2016 నుంచి ఇప్పటివరకు ఎలాంటి రోడ్డు చూపెట్టలేదని మాకు కచ్చితంగా రోడ్డు చూపెట్టాలని డాలర్ మెడోస్ కాలనీవాసులు ధర్నా చేశారు. ఈ విషయంపై ఇప్పటికే నాలుగు సార్లు కలెక్టర్ ను ఆర్డిఓ ను మున్సిపల్ కమిషనర్ ను కలిసినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని కాలనీవాసులు అన్నారు. ఇకనైనా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు ప్రత్యేక రోడ్డు కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాలర్ మెడోస్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## మొగిలిపేట లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి భూమి పూజ







**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 16:** మండలంలోని మొగిలిపేట గ్రామంలో సోమవారం రోజున గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 20 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం కొరకు భూమి పూజ నిర్వహించారు స్థానికంగా ఆరోగ్య ఉప కేంద్రం ఉండటం వల్ల వైద్య సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉంటాయని విడిసి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్ రమణారెడ్డి, రంగు రామ గౌడ్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ మహబూబ్ ఖాన్, దేవాదాయ కమిటీ చైర్మన్ ఎదులపురం నరేష్, సభ్యులు గోల్కొండ బాబ్జీ, దండ వేణి నర్సయ్య, బాలి మహేందర్, వంగ మహిపాల్, రెబ్బాస్ సంజీవ్ బుర్రి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వడ్లు, బియ్యం అధిక మోతాదులో తిని 12 గొర్రెలు మృతి





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి డిసెంబర్ 16:** వడ్లు,బియ్యం అధిక మోతాదులో తినడంతో 12 గొర్రెలు మృతి చెందిన విషాద సంఘటన మండలంలోని మొగిలిపేట గ్రామంలో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే మొగిలిపేట గ్రామానికి చెందిన కొత్త ముక్కెర రాజన్న కు చెందిన 70 గొర్రెల మందను ఎప్పటిలాగే మేపడానికి ఆదివారం రోజున ఊరి పక్కనే గల ఒక ఇండస్ట్రియల్ ఏరియాలో మెపుతుండగా అక్కడే ఉన్న వడ్లు, బియ్యాన్ని అధిక మోతాదులో తినడంతో అది పూర్తిగా అరగక గొర్రె పోతు తో కలుపుకొని మొత్తంగా 12 గొర్రెలు మృతి చెందినట్లు అలాగే ఇంక కొన్ని గొర్రెల పరిస్థితి విషమంగా ఉన్నట్లు పశు వైద్యాధికారి సుజాత తెలిపారు. మృతి చెందిన గొర్రెలు అన్ని కూడా గర్భం దాల్చగా వచ్చే రెండు మూడు రోజుల్లో ఈనడానికి సిద్ధంగా ఉన్నాయాని వీటి విలువ లక్షల్లో ఉంటుందని బాధిత కుటుంబీకులు కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద వారికి న్యాయం

**9 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కారంపూడి ఉపేందర్**

**పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దిన్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల కోసం సర్వే**



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి డిసెంబరు 16 :** కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద వారికి న్యాయం జరుగుతుందని మరిపెడ మున్సిపాలిటీ 9 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కారంపూడి ఉపేందర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కోసం చేపట్టిన సర్వే లో కాంగ్రెస్ పార్టీ మరిపెడ పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దిన్ తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ సూచన మేరకు ఈ పథకం కోసం ఇల్లు లేని అసలు సిసలు పేదవారిని అర్హులుగా గుర్తించడం జరుగుతుందన్నారు,రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వార్డు నాయకులు మాధారపు కుమార్, గుగులోత్ విష్ణు, మున్సిపాలిటీ ఉద్యోగి మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాడంబరంగా రేగు మల్లేష్ కురుమ జన్మదిన వేడుకలు



**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 16:** సీనియర్ రాజకీయ నాయకులు రేగు మల్లేష్ జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. వలిగొండ మండల వాసి నమిల కాల్వ గ్రామానికి చెందిన రేగు మల్లేష్ కురుమ జన్మదిన వేడుకలు బుంగ రాజు ఆధ్వర్యంలో ఎల్బి నగర్ నియోజకవర్గ మన్సూరాబాద్ లో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హైదరాబాద్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డ సత్యనారాయణ నమిలకాల్వ మాజీ సర్పంచ్ వంగాల బిక్షపతి గౌడ్, ప్రముఖ విద్యా వేత్త డాక్టర్ జూలు నాగేశ్వర్, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు కొంపెల్లి విజయ్ గౌడ్, లెక్చరర్ కొంపెల్లి మల్లేష్ గౌడ్, పారిశ్రామిక వేత్త నాగేల్లి ప్రభాకర్ గౌడ్, కొంపెల్లి రాజా గౌడ్ తదితరులు హాజరయ్యారు.

## మల్లికార్జున స్వామి బోనాల జాతరలో పాల్గొన్న దుద్దిళ్ళ శ్రీను బాబు



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి డిసెంబరు 16:** మహాదేవ్ పూర్ మండలం బెగ్లూర్ గ్రామంలో సోమవారం రోజున మల్లికార్జున స్వామి బోనాల జాతరలో పాల్గొన్న దుద్దిళ్ళ శ్రీను బాబు మల్లికార్జున స్వామి వారి జాతర కు హాజరై ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న శ్రీను బాబు మల్లికార్జున స్వామి ఆశీస్సులతో మంథని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీను బాబు అన్నారు. అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్వాహకులు మల్లికార్జున స్వామి వారి చిత్రపటాన్ని దుద్దిళ్ళ శ్రీను బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పుట్టినరోజు వేడుకలు





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి డిసెంబరు 16:** అడ్డ గూడూరు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డ గూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షుడు నాగుల పల్లి దేవగిరి ఆధ్వర్యంలో గాదరి కిషోర్ పుట్టినరోజు వేడుకలను బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, వడకల రణధీర్ రెడ్డి,మాదాను అంటోని గూడెపు పరమేష్ తలపాక మహేష్, గజ్జెల్లి రవి సోమిరెడ్డి పురుషోత్తం రెడ్డి, దాసరి బాలరాజు, బైరెడ్డి నర్సిరెడ్డి,బాలెంల బాబు మహాజన్ బాలెంల పరశురాములు,గూడపు నరేష్, బాలెంల అరవింద్, పయ్యావుల రమేష్, బాలెంల అయోధ్య,బాలెంల రామకృష్ణ, ఎలిజాల దయాకర్,మందుల కిరణ్, బాలెంల రాజు, గూడెపు పరమేష్, బాలెంల బాబురావు,పయ్యావుల మహేష్, నీలం నరేష్ బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపాలిటీ యనంపేటలో అక్రమంగా మట్టి తవ్వకాలు

- అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతూ జేబులు నింపుకుంటున్న దళారులు
- ఇదంతా తెలిసి కూడా తెలియనట్టు నటిస్తున్న రెవెన్యూ అధికారులు





**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 16:** మేడ్చల్ జిల్లాలోని ఘట్ కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ లోని ఎనంపేటలో సర్వే నంబర్ 90 లో సెల్లార్ తవ్వుతూ వందలాది టిప్పర్ లతో మట్టిని తరలిస్తూ బయట అమ్ముకుంటున్న కూడా ఏమాత్రం పట్టించుకోని రెవెన్యూ అధికారులు. సెల్లార్ విషయంలో కొందరు స్థానిక ప్రజా ప్రతినిధులే స్వయంగా తహసిల్దార్ కు మున్సిపల్ సంబంధిత అధికారులకు, ఫిర్యాదు చేసినా కూడా అధికారులు చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు అంటే అధికారులు కూడా వారితో కుమ్మక్కై లక్షల్లో ముడుపులు తీసుకుంటూ వారికి సహకరిస్తున్నారని ఆరోపిస్తున్న స్థానికులు. ఇప్పటికైనా స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఈ సెల్లార్ పై మట్టి మాఫియా పై చర్యలు తీసుకోకపోతే మైనింగ్ శాఖ కు అలాగే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని స్థానిక ప్రజలు తెలిపారు

# మహాత్మ జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు అందుకున్న ముంజాల రాజేందర్ గౌడ్



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబరు 16:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండలం ధర్మారావు పేట గ్రామ వాసి ముంజాల రాజేందర్ గౌడ్ మహాత్మ జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు 2024 సంవత్సరానికి గాను అందుకున్నారు. రాజేందర్ గౌడ్ బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టారు డిసెంబర్ 15 వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 17 వ నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ చైర్మన్ మరియు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుబ్రమణ్యన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

ఈ కార్యక్రమం లో విశిష్ట అతిధులుగా ఢిల్లీ మంత్రి ముకేశ్ కుమార్ అహ్లావత్ ముఖ్య అతిథిగా ఢిల్లీ కరోల్ బాగ్ ఎమ్మెల్యే విశేష్ రవి కాన్షిరాం సోదరి కాన్షిరాం ఫౌండేషన్ చైర్ పర్సన్ బిబి స్వర్ణ కౌర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సి ఎస్టి బిసి మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ప్రతి ఏటా ప్రజా ఉద్యమ కారులకు సంఘ సేవకులకు రచయితలకు కవులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. ఇండియా లోని 27 రాష్ట్రాల నుండి సుమారుగా 1000 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరైనట్లు తెలియజేశారు.

ఈ అవార్డు అందజేసిన వారిలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షులు మన్ వీర్ సింగ్ పర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్ రాష్ట్ర కో -ఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ తాటి కంటి ఐలయ్య వివిధ రాష్ట్రాల అధ్యక్షులు పాల్గొన్నారు. ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు అందుకున్నానందుకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ కు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతం కు రాష్ట్ర కో ఆర్డినేటర్ హనుమాన్ల విష్ణు కు అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ తాటికంటే ఐలయ్య విజయ గిరి సమ్మయ్య లకు ధన్యవాదాలు తెలుపుతూ నేను ఉస్మానియా యూనివర్సిటీ లో వున్నా రోజుల్లో తెలంగాణ ఉద్యమం లో చురుకుగా పాల్గొని రబ్బరు బుల్లెట్ తిన్న తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుని గా సమాజం లో జరిగే విద్యా సమస్యలు సమాజం లో జరిగే అనేక సమస్యల పైన ఆర్. కృష్ణయ్య తో ఎన్నో ధర్నాలు ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందన్నారు. మోకు దెబ్బ రాష్ట్ర నాయకునిగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి బీసీ లు సంక్షేమ పథకాలే కాదు రాజ్యాధికార దిశగా ప్రయాణించాలని 2022లో దాసు సురేష్ అధ్యక్షునిగా బీసీ రాజ్యాధికార సమితి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పటినుండి బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శిగా ప్రతి గ్రామ మండల జిల్లా కమిటీలతో పాటు, బీసీ లకు జరిగే అన్యాయాల పైన నిరంతరం కొట్లాడుతూ గ్రామ స్థాయి నుండి చైతన్యం తేవడానికి అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.

## దేశ సంపదను పెట్టుబడుదారులకు దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం







**ఎం సిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబరు 16:** ప్రజలందరికీ చెందాల్సిన దేశ సంపదను అదాని అంబాని లాంటి బడా పెట్టుబడి దారులకు దోచి పెడుతూ కష్ట జీవుల హక్కులను కాలరాసే విధానాలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతున్నదని ఎం సిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఆల్ ఇండియా సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ (ఏఐసిటి యు), భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వరంగల్ ఏక శిలా పార్కు నుంచి వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి ప్రధాన ద్వారం ఎదుట ధర్నా చేపట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో మెజారిటీ తగ్గించి బిజెపి మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పినా బుద్ధి రాలేదన్నారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చివేసి నాలుగు కార్మిక చట్టాలను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరిస్తుంది అని అన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచకుండా పని గంటలు మాత్రం పెంచి శ్రమ దోపిడిని విస్తృతం చేసిందన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా తాత్సారం చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పాలకుల దోపిడి విధానాలను నిరసిస్తూ కార్మిక హక్కుల సాధనకై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐసీటియు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్రా ప్రతాప్ మాట్లాడుతూ శ్రమజీవుల పై ఎంత మాత్రం ప్రేమ ఉన్న మోడీ ప్రభుత్వం తక్షణమే నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం కనీస వేతనం 26 వేల రూపాయలను నిర్ణయించాలని కోరారు. కార్మికులు సాధించుకున్న చట్టాలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి కి డిమాండ్ లతో కూడిన మెమోరాండం అందజేశారు

ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షుడు మహమ్మద్ మసూక్ ఎం సిపిఐ (యు) జిల్లా నాయకులు మంద రవి కుసుంబ బాబురావు మహమ్మద్ ఇస్మాయిల్ ఐతం నాగేష్ అప్పనపురి నర్సయ్య నలివెల రవి గోనె రామచందర్ జెట్టి రాజు పరిమళ గోవర్ధన్ రాజు ఈక జమున రాకేష్ పెండ్యాల మల్లయ్య జయ రజిత అశోక్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గట్టు శ్రీనివాస్ ను సన్మానించిన ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ రీజినల్ మేనేజర్ వంశీ ధర్ రెడ్డి





**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి డిసెంబరు 16:** ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో పాలసీలు చేస్తున్న వారికి సేవలు అందించడంలో మిగతా కంపెనీల కన్నా ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ముందుందని తెలంగాణ రాష్ట్రం లోనే హుజురాబాద్ ఎస్బిఐ లైఫ్ బ్రాంచ్ సుమారు నాలుగు కోట్ల వ్యాపారం చేసి ముందుందని తెలంగాణ రీజినల్ మేనేజర్ పి వంశీధర్ రెడ్డి అన్నారు సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ఎస్బిఐ లైఫ్ కార్యాలయంలో డివిజన్ టాప్ లైఫ్ మిత్ర మరియు వియత్నాం ఫారిన్ ట్రిప్ అర్హత సాధించిన కొత్త గట్టు శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని మాచినపల్లి గ్రామానికి చెందిన కొత్త గట్టు శ్రీనివాస్ సుమారు 100 పాలసీలతో 50 లక్షల రూపాయల ప్రీమియం చేయడం రికార్డు అని అన్నారు, ఎస్బిఐ లైఫ్ పాలసీ దారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పాలసీలు రూపొందిస్తుందని అందువల్ల ప్రజల్లో ఎస్బిఐ లైఫ్ పై నమ్మకం పెరిగిందని అన్నారు. పాలసీ దారులకు సేవలు అందించడంలో హుజురాబాద్ బ్రాంచ్ ముందంజలో ఉందని అన్నారు ప్రజలు భీమా కోసం, ఇన్కమ్ టాక్స్ కోసం, భవిష్యత్తు అవసరాల కోసం, పిల్లల చదువుల కోసం,ఎస్బిఐ లైఫ్ లో పాలసీలు చేయాలని ఆయన కోరారు. అత్యధిక పాలసీలు చేసిన కొత్త గట్టు శ్రీనివాసును ఆయన కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే హుజురాబాద్ బ్రాంచ్ పురోగతి సాధిస్తున్నందుకు బ్యాంకు అధికారులను సిబ్బందిని ఆయన అభినందించారు.

కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఈ రవీందర్ రెడ్డి, డివిజనల్ మేనేజర్ జి సుధాకర్, టెరిటరీ మేనేజర్ శ్రీరామోజు నాగేశ్వర్, ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలి






**జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి**

**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి డిసెంబరు 16:** విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని, జిల్లా విద్యాశాఖాధికారి డా. రవీందర్ రెడ్డి అన్నారు. మరిపెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు, మరిపెడ పాఠశాల ఉపాధ్యాయులే దాతలుగా అందించిన స్టడీమెటీరియల్ ను ఆయన అందించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అకుంఠిత దీక్షతో కృషి చేసి ఉన్నత ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ప్రతి విదార్థి తనను తాను ఒక ఉపాధ్యాయునిగా భావించి, లిటిల్ టీచర్ కాన్సెప్ట్ తో అభ్యాసన కొనసాగించాలని అన్నారు. విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరవుతూ, ప్రతి చాప్టర్ వారిగా పరీక్షలు రాసి నట్లయితే, అంతః పరిశీలన శక్తి పెరిగి మెరుగైన ఫలితాలు సాధిస్తారని అన్నారు. తల్లి దండ్రులకు, సమాజానికి భారం కాకుండా, ఉన్నత విలువలతో కూడిన విద్యను విద్యార్థులు పొందాలని, ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించి మెరుగైన ఫలితాలతో మహబూబాబాద్ జిల్లా ను పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని ఆయన ఆకాంక్షించారు. తదుపరి విద్యార్దులకు స్టడీ మెటీరియల్ ను అందించి వారితో ముచ్చటించి పరీక్షలకు సంసిద్దులను చేశారు ఈ కార్యక్రమంలో ఎసిజిఈ శ్రీరాములు ఎంఈఓ అనితా దేవి ప్రధానోపాధ్యాయులు అనంతరావు, పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంట బొమ్మల గుడి శివాలయంలో కోటి శివ పంచాక్షరి మంత్ర జపం



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి డిసెంబర్ 16:** జమ్మికుంట విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంట లో సోమవారం ధనుర్మాసంలోని మార్గశిర మాసం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా అన్నపూర్ణ సేవా సమితి భవాని భజన మండలి ల ఆధ్వర్యంలో కోటి శివ పంచాక్షరి మంత్ర జపం అనగా ఓం నమశ్శివాయ అనే జపము ఆలయ అర్చకులు మండ లేముల వేణుగోపాల్ శర్మ ప్రారంభించారు ఇది లోక కళ్యాణార్థం సోమవారం నుండి ఈ నెల 7 వ తేదీ వరకు కోటి జపం పూర్తిచేయాలని సంకల్పం మరియు ఇది స్వామివారు మనకు ప్రసాదించిన వరం ఈ కోటి జప కార్యక్రమం ఈ దీక్ష కార్యక్రమాన్ని అందరం కలిసి దిగ్విజయం చేసి రుద్ర హెూమాన్ని అతి వైభవంగా చేసి శ్రీ విశ్వేశ్వర స్వామి కృపా కటాక్షాలు కలగాలని పొందాలని భగవంతుని ప్రార్థించారు ఆలయ కమిటీ సభ్యులు

## కాన్సర్ బాధితుడికి ఆపదలో అండగా సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి డిసెంబరు 16:** జగిత్యాల జిల్లా మేడి పల్లి మండలం మన్నె గూడెం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు పడాల గంగాధర్ గత కొంత కాలంగా గాల్ బ్లాడర్ పెద్ద పేగు కేన్సర్ తో బాధపడుతూ కరీం నగర్ లోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స కోసం కుటుంబ సభ్యులు దాతల సహాయం కొరగా భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు టి పిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి దృష్టికి రాగానే వెంటనే కరీం నగర్ లోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న పడాల గంగాధర్ ను పరామర్శించారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితులను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని తమ వంతుగా దోసిలి ఫౌండేషన్ ద్వారా పదిహేను వేల రూపాయలను కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో కాంగ్రెసు పార్టీ తరుపున కూడా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. పడాల గంగాధర్ ను పరామర్శించిన వారిలో మేడిపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ ముదాం వినోద్, మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, మేడిపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జలంధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్, తదితరులు ఉన్నారు.

## సమాచార హక్కు చట్టం

# సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక**



**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి డిసెంబర్ 16:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులుగా రామగళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మల్లం శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలు గా వేముల పుష్పలత, సంయుక్త కార్యదర్శిగా దీపక్ కులకర్ణి, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధిగా రాసునూరి లక్ష్మణ్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతో పాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు.

రంగారెడ్డి జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులుగా ఎన్నికైన రామగళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మల్లం శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలు గా వేముల పుష్పలత, సంయుక్త కార్యదర్శిగా దీపక్ కులకర్ణి, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధిగా రాసునూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్చందంగా ప్రజలు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తు దారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమీషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించ బడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్ ను సన్మానించిన వేముల కుర్తి నాయకులు




**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం ప్రతినిధి డిసెంబర్ 16** :జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామంలో సోమవారం మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ను మొదటి సారిగా వేములకుర్తి గ్రామానికి విచ్చేయగా శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అంజయ్య, అంకతి భరత్ కుమార్, ద్యావర శెట్టి శివా నందం చౌడాల సంజీవ్, ఆరే రమేష్, రెడ్డవైన అజయ్ కుమార్ సంఘ తిరుపతి, బాశెట్టి హరీష్, చేపూరి రాము తదితరులు పాల్గొన్నారు

# వేములకుర్తి లో అయ్యప్ప స్వామి పడిపూజ

**స్వామి వారికి పంచామృత అభిషేకాలు**

**భజన సంకీర్తనలు,వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు**





**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం ప్రతినిధి డిసెంబర్ 16** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామంలో సోమవారం ఉదయం అయ్యప్ప స్వామి పడిపూజ మహెూత్సవం ఆడంబరంగా జరిగింది.

గ్రామానికీ చెందిన ద్యావర శెట్టి శివా నందం -భవాని ,ద్యావర శెట్టి మణిదీప్ అఖిల ఇంట్లో అయ్యప్ప స్వామి పూజ ఆలయ అర్చకులు నిటూరి అశోక్ శర్మ ల కర కమములచే గణపతి ,సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.

భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.పూజా కార్యక్రమం అనంతరం గురు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, గురు స్వాములు మంత్రి అంజయ్య, దొమ్మాటి ప్రవీణ్,ఏలిగేటి రమేష్, బండారి మారుతి, అంకతి భరత్ కుమార్ బాశెట్టి హరిష్,చింత లవ కుమార్ చేపూరి రాము కట్కం శ్రీనివాస్ కొత్త శ్రీకాంత్, చకినం ప్రశాంత్, ద్యావర శెట్టి విశ్వనాథం, కట్కం మణి చరణ్ బాశెట్టి నరేష్, బాశెట్టి హనుమాండ్లు బూసం సుధాకర్ దేవర శెట్టి అరుణ్ కుమార్, సౌడల సంజీవ్,నాంపల్లి వెంకటాద్రి, ఎడి పెల్లి మురళి, దేశెట్టి రాజారెడ్డి,గుమ్మల నరేష్, పెంట లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నం మండలంలో బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుల ఎన్నిక







**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు డిసెంబరు 16:** శంకరపట్నం మండలంలోని కేశవ పట్నం అర్కండ్ల, చింతల పల్లి గ్రామాల బిజెపి పోలింగ్ బూత్ బాధ్యుల ఎన్నిక జరిగింది. కేశవపట్నం111 వ బూత్ అధ్యక్షుడిగా తోట అనిల్, ప్రధాన కార్యదర్శిగా తోట అరవింద్, బి ఎల్ ఏ 2 గా తాడవేణి కార్తిక్, అర్కండ్ల బూత్ అధ్యక్షునిగా నేదురు అరుణ్, ప్రధాన కార్యదర్శిగా, చేర్ల సురేష్, బి ఎల్ ఏ 2 గా చర్ల మోహన్, చింతల పల్లి గ్రామం (119) బూత్ అధ్యక్షునిగా కట్కూరి తిరుపతి రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన పోలింగ్ బూత్ నియామక కార్యక్రమాల్లో ఎన్నికల అధికారి ఆకుల రాజేందర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ , శక్తి కేంద్ర ఇన్చార్జి లు రాస మల్ల శ్రీనివాస్, నిమ్మ శెట్టి సంపత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రాస మల్ల శ్రీనివాస్, ఎస్టి మోర్చా అధ్యక్షులు బిజిలి సారయ్య, నాయకులు శ్రీనివాస్ , సాయి ప్రకాష్, రాజిరెడ్డి, అశోక్, తిరుమల్ రెడ్డి, శివారెడ్డి, బొంతల తిరుపతి, రవి, సతీష్, హరీష్, వాసుదేవరెడ్డి, మల్లేష్ , శ్రీనివాస్ రెడ్డి, కేశవేణి సది, భువన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావు పేట లో మల్లన్న ను దర్శించుకున్న కూన గోవర్ధన్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబర్ 16:** వెంకట్రావు పేట గ్రామం లోని మల్లన్న స్వామి ని దర్శించుకున్న మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమం లో దానవేణి శ్రీను,గోపునవేణి రమేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కో ఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గం ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్, బైండ్ల శ్రీకాంత్, ముద్దం ప్రశాంత్,సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com